క్లుప్తంగా

సీఎంను కలిసిన సుమన్



సీఎం జగన్‌తో సుమన్‌కుమార్

నారాయణవనం: తిరుపతి విమానాశ్రయంలో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు, జెడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ స్వాగతం పలికారు. తిరుపతిలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

నేడు ఎమ్మెల్యే ఆదిమూలం పర్యటన

వరదయ్యపాళెం: మండలంలోని పెద్ద పాండూరులో గురువారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి తెలిపారు. తుపాన్‌తో దెబ్బతిన్న రోడ్లను అధికారులతో కలసి ఆయన పరిశీలించనున్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని తెలిపారు.

రాష్ట్ర పోటీలకు ఎంపిక



ప్రవాసిని

శ్రీకాళహస్తి: పట్టణంలోని వెలంపాళెంకు చెందిన 5వ తరగతి విద్యార్థిని ప్రవాసిని భగవద్గీత పారాయణం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. తిరుపతిలో చిన్మయ మిషన్ కార్యాలయంలో ఈనెల పదో తేదీ జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. ఈనెల 17న ఒంగోలులోని శ్రీచిన్మయ శారద తపోవనం ఆశ్రమంలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొననుంది.

ఉద్యానవన పంటల పరిశీలన



కనమనంబేడులో మామిడి చెట్లను పరిశీలిస్తున్న యామిని

బుచ్చినాయుడుకండ్రిగ: మిచాంగ్ తుపాన్ కారణంగా మండలంలో కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న ఉద్యానవన పంటలను బుధవారం ఉద్యానవన శాఖాధికారి యామిని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో భారీ గాలులకు మామిడి చెట్లు నేల కూలగా, మిరప పంట దెబ్బతినిందని తెలిపారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి, నష్టంపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందుతుందని పేర్కొన్నారు. ఏఈఓ రేవతి పాల్గొన్నారు.

కార్మిక కుటుంబాలకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న ఈఎస్‌ఐ వైద్యబృందం

రేణిగుంట: రేణిగుంట మండలం గాజులమండ్యం ఇండస్ట్రియల్ ఎస్టేట్ పీఆర్ రోలింగ్ ఇనుప ఖనిజ కర్మాగారంలో బుధవారం తిరుపతి ఈఎస్‌ఐ ఆస్పత్రి వైద్యులచే నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈఎస్‌ఐ కార్పొరేషన్ ఆదేశాల మేరకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో 170మంది కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈఎస్‌ఐ వైద్యులు ఏవీఎస్ ప్రసాద్, పద్మహస్త, అస్టిన్‌రాజు, ఆయుష్ డాక్టర్ శ్రీలత, సిబ్బంది గీత, దివ్యభారతి, వినోదిని, నరసింహ, భూపాల్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు సరుకుల పంపిణీ



ఏర్పేడు : నచ్చనేరి కాలనీలో సరుకుల పంపిణీ

ఏర్పేడు: మండలంలోని కుమ్మరికండ్రిగ, నచ్చనేరి ఎస్టీ కాలనీల్లో 90 కుటుంబాల తుపాన్ బాధితులకు అమెజాన్, డొనేట్‌కార్ట్, ఆషాసేవా స్వచ్ఛం సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు, సర్పంచ్ మునిరామయ్య, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పట్రా సిద్దయ్య, ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రలో ప్రతిభ చాటాలి



కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రతిభ చాటాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఆడుదాం ఆంధ్ర ప్రారంభం అవుతుందని, జనవరి 15 వరకు ఈ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీల్లో 15 సంవత్సరాలు పైబడిన వారు పాల్గొనవచ్చన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో స్త్రీ, పురుషులెవరైనా పాల్గొనవచ్చని వెల్లడించారు. పాల్గొనదలచినవారు తమ పరిధిలోని వలంటీరు, లేదా సచివాలయం లేదా ఎంపీడీఓ కార్యాలయాల్లో పేరు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పోటీలు సచివాలయ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అంచెలంచెలుగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడా ప్రతిభకు వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

రాష్ట్ర, జాతీయ స్థాయి విద్యార్థులకు ప్రశంస

పిచ్చాటూరు జెడ్పీ హైస్కూల్‌ల్లో చదువుతూ జోనల్స్‌లో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభినందించారు. రబ్బీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని చారుమతిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే 26 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

పిచ్చాటూరు జెడ్పీ హైస్కూల్ ప్లస్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలును ఎమ్మెల్యే ఆదిమూలం పరిశీలించారు. భోజనాన్ని తిని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. బాగా చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు మధుసూదన్ రావు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సుబ్రమణ్యం, పీఈటీ అములు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, నాయకులు గజేంద్ర, మోహన్, చెంగల్రాయ రెడ్డి, బాబు రెడ్డి, శేఖర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు





జస్టిస్ సూర్యభాస్కరంను సత్కరిస్తున్నఅధికారులు, ఆలయంలో శ్రీవిజయేశ్వరీదేవి

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ సూర్య భాస్కరం, పెంచలకోనకు చెందిన మాత విజయేశ్వరీదేవి, ఆమె శిష్యబృందం దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఈవో కేఎస్ రామారావు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అధికారులు అందజేశారు.

అగర్వాల్ కంటి సంరక్షణ కేంద్రం ప్రారంభం



పాల్గొన్న డాక్టర్ సుమంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పట్టణంలో బుధవారం డాక్టర్ అగర్వాల్స్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ప్రాథమిక కంటి సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో అగర్వాల్ కంటి ప్రాథమిక సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. డాక్టర్ సుమంత్ రెడ్డి, ఇతర వైద్యులు మాట్లాడుతూ ఆస్పత్రిలో నిర్వహించే వైద్య సదుపాయాలను వివరించారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన శ్రీసత్యసాయి సేవా సమితి బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో శ్రీవిద్యాజ్యోతి ఇంగ్లిష్‌మీడియం విద్యార్థులు ప్రతిభ చాటారు. భావన, యస్మిత, మొదటి బహుమతి, లాసియా చంద్రిక, హాఫిఫ రెండవ బహుమతి, యాసిన్, హాసిని మూడవ బహుమతి సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ సంయుక్త, హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అభినందించారు.


ఆపద కాలంలో ఆర్థిక భరోసా



చిన్న పాండూరులో ముంపు బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వరదయ్యపాళెం: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో రైతులతో పాటు సాధారణ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. దీంతో వరదయ్యపాళెం మండలంలోని ఐదు ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలిచింది. ఆ దిశగా మండలంలోని చిన్న పాండూరు, వరదయ్యపాళెం, సీఏల్‌ఎస్‌పల్లె, మత్తేరిమిట్ట, నెల్లటూరు ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇళ్లలోకి నీరు చేరి ముంపునకు గురైన 197 కుటుంబాలకు ప్రభుత్వం అందించిన రూ.4,45,000 ఆర్థికసాయాన్ని అధికారులు అందజేశారు. కుటుంబాల వారీగా రేషన్ కార్డులో ఒక్క పేరున్న వారికి రూ.వెయ్యి, ఇద్దరున్న వారికి రూ.2వేలు, ముగ్గురు ఆపై ఉన్నవారికి రూ.2500 చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అలాగే ఇళ్లలోకి నీరు చేరి జనజీవనం కోల్పోయిన 850 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వీరికి 25కేజీల బియ్యం, లీటరు పామాయిల్, కేజీ కంది పప్పు, కేజీ ఎర్రగడ్డలు పంపిణీ చేశారు. విపత్తు జరిగిన ఒకటి, రెండు రోజుల్లోనే నిత్యవసర సరుకులు, ఆర్థికసాయం వేగవంతంగా పంపిణీ చేయడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


తక్షణమే అందించారు



తుపాన్ కారణంగా బీజీఆర్ గిరిజనకాలనీలోకి పెద్దఎత్తున నీరు చేరింది. మా ఇబ్బందిని గుర్తించిన తహసీల్దార్ కాలనీవాసులను తక్షణమే గోవర్ధనపురం ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. రెండు రోజుల పాటు భోజన వసతులను కల్పించారు. వర్షం ఆగిన మరుసటి రోజే నిత్యవసర సరుకులు, నగదును ఎమ్మెల్యే ఆదిమూలం నుంచి అందుకున్నాం.

– అరకయ్య, బీజీఆర్‌కాలనీ


సీఎంకు రుణపడి ఉంటాం



భారీవర్షాలతో 10 రోజుల పాటు ఉపాధి కోల్పోయాం. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబాలు మావి. తుపాన్ కారణంగా మా కాలనీలోకి పెద్దఎత్తున వరదనీరు చేరడంతో నిలువ నీడ లేక, ఉపాధి లేక అవస్థలు పడ్డాం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తక్షణం స్పందించి ఆర్థికసాయం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఆయనకు రుణపడి ఉంటాం.

– కె.సంధ్య కుటుంబం, బీజీఆర్‌కాలనీ


గత ప్రభుత్వాలు ఇలా ఇవ్వలేదు



గతంలో అనేక పర్యాయాలు తుపాన్ కారణంగా విపత్తు సంభవించింది. గత టీడీపీ ప్రభుత్వం ఇంతలా సాయం చేయలేదు. నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం భారీ వర్షాలు ఆగిన తక్షణమే ఆర్థికసాయంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేసింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– రామమ్మ, చిన్న పాండూరు

ముంపు బాధితులను ఆదుకున్నాం



ముంపునకు గురైన బాధిత కుటుంబాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణమే గుర్తించాం. వర్షాల సమయంలో పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాం. ప్రభుత్వం ఆదేశించిన మేరకు 197 కుటుంబాలకు ఆర్థికసాయం, 850 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశాం.

– గౌరీశంకరరావు, తహసీల్దార్

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ



సాయిలహరి

బుచ్చినాయుడుకండ్రిగ: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సాయి లహరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నరసింహరావు బదిలీపై నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం వెళ్లారు. దీంతో గ్రూపు-1 ఎంపికైన సాయి లహరికి ఎంపీడీఓగా మొదటి పోస్టింగ్ ఇక్కడికే ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

కేంద్ర పథకాలపై ప్రచారం

నగరి: మండలంలోని బుగ్గఅగ్రహారం గ్రామంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార వ్యాన్‌లో విచ్చేసిన సిబ్బంది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, నాయకులు కైలాసం యాదవ్, పి.రామ్మూర్తి యాదవ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

చిత్తూరు కలెక్టరేట్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ కార్యవర్గ సభ్యునిగా పూజారి రాఘవేంద్ర ఎన్నికయ్యారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన జాతీయ మహాసభల్లో ఆయన్ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్ శరణ్ షాహి ప్రకటించారు. ఎన్నికైన రాఘవేంద్ర మాట్లాడుతూ జాతీయ కార్యవర్గంలో అవకాశం లభించడం ఆనందకరమన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

హిమోగ్లోబిన్‌పై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీలత

శ్రీకాళహస్తి: పట్టణంలోని పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీలత మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రి గైనకాలజిస్టు డాక్టర్ సత్యశ్రీ మాట్లాడుతూ హెచ్‌బీ లెవల్ ఏఏ స్థాయిలో ఉంటే బాలికలు, మహిళలు ఆరోగ్యంగా ఉంటారో వివరించారు. ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ భానుప్రియ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఏరియా ఆస్పత్రి సిబ్బంది, అధ్యాపకులు తులసి పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



పుత్తూరు: పౌష్టికాహారం తింటున్న గర్భిణులు

పుత్తూరు: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీలకు 'రోజా చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. గర్భిణులకు, వారి సహాయకులకు విజిటబుల్ పలావ్, వైట్ రైస్, గుడ్డు, కర్రీ, పచ్చడి, సాంబారు, రసం, పెరుగఅన్నం, చిక్కీ, అరటిపండును అందించారు. ఈ సందర్భంగా గర్భిణులు మాట్లాడుతూ పరీక్షల కోసం వచ్చే తమకు ప్రతి బుధవారం కడుపు నిండా మంచి భోజనం పెడుతున్న మంత్రి రోజమ్మ రోజు మేలు మరువలేమని తెలిపారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు నారాయణస్వామి, పుష్పమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

17న గౌడ వన మహోత్సవం



ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

శ్రీకాళహస్తి: గూడూరు పట్టణం తాళ్లమ్మదేవాలయ ప్రాంగణంలో ఈనెల 17వ తేదీన తిరుపతి జిల్లా గౌడ సంఘం వన మహోత్సం జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు. బుధవారం ఈమేరకు ఇక్కడి కార్యాలయంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. నాయకులు డాక్టర్ శ్యామల, ఈశ్వర్‌గౌడ్, తిరకాల పురుషోత్తంగౌడ్, మోహన్‌గౌడ్, నాగరాజుగౌడ్, నారాయణగౌడ్, శ్రీరాములుగౌడ్, శివగౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన కోసం జగనన్నే సీఎం కావాలి



ఏర్పేడు: పథకాల బోర్డు ప్రారంభంలో నాయకులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ పూడి పంచాయతీ ఇన్‌చార్జి చెరకు నరసింహులు నాయుడు అన్నారు. మండలంలోని పూడి పంచాయతీలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయని, ఇలాంటి పారదర్శక పాలన కావాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అందించని విధంగా వివిధ పథకాల కింద తొట్టంబేడు మండలానికి రూ. 18.39 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో సురేష్‌బాబు, ఈవోపీఆర్డీ తరుణాక్షరెడ్డి, సర్పంచ్ రేవతి, నాయకులు భక్తవత్సలం, మునిరత్నం, నాగరాజు, మురళీయాదవ్, బాలు, గురస్వామి, వెంకటసుబ్బయ్య యాదవ్, బుజ్జిరెడ్డి, డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

వాగవేడులో..

శ్రీకాళహస్తి మండలం వాగవేడులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. నాయకులు వాసుదేవరెడ్డి, రాజారెడ్డి, శంకర్ యాదవ్, హరినాథరెడ్డి, ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం

ఏర్పేడు: పేదల సంక్షేమం, సుపరిపాలన కొనసాగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రావాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పేడులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ధిని గ్రామస్తులకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం రాత్రి పల్లె నిద్ర చేశారు. ఎంపీడీఓ గిడ్డయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జల్లు రమణయ్య యాదవ్, పవన్‌కుమార్, రాజారెడ్డి, గాలి రవి, శేఖర్‌రెడ్డి, రాంబత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.



సత్యవేడు: పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

సత్యవేడు: ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సత్యవేడు సచివాలయం-4లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచ్ పి.మంజుల అధ్యక్షతన జరిగింది. సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో నాన్‌డీబీటీ కింద రూ.14.85 లక్షలు లబ్ధిదారులకు అందిందని తెలిపారు. సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ముని రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు బెల్లు రమేష్, ఎంపీటీసీ షీలా, రాబిన్, సచివాలయ కన్వీనర్లు పళణి, ఈశ్వరయ్య, సెక్రటరీ హరీష్, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆదిలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నారాయణవనం: క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స చేయించుకుంటే నయం అవుతుందని పలువురు పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో రాస్, తిరుపతి టాటా ట్రస్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన, ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీడీవో కృష్ణ మూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రోగాలను ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్య సేవలను పొందాలని సూచించారు. తిరుపతి టాటా ట్రస్ట్ క్యాన్సర్ నివారణ వైద్యులు వెంకయ్య బాబు, రెడ్డి కుమారి, మెహతాజ్ క్యాన్సర్‌పై అవగాన కల్పించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 76 మందికి రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్-బీ,సీ, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, జాగ్రత్తలను వివరించారు. సీసీలు నాగేంద్ర రావు, సురేష్, మురళి, రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.